జగద్గురు విశ్వేశ్వరతీర్థ స్వామిరాక

ఉడిపి పెజావర్ పీఠాధిపతులు, జగద్గురు శ్రీ విశ్వేశ్వరతీర్థస్వామి, ఇటీవల తమ తిరుపతి పర్యటనలో, భిన్నమార్గాలలో పడిపోతున్న హిందూ సమాజాన్ని సముద్ధరించుకునేందుకు సర్వశక్తులు సమీకరించి, సమష్టిగా ప్రయత్నించ వలసిందిగా సూచించారు.

ఈనాడు హిందూ సమాజోద్ధరణకు జరిగే ప్రయత్నాలు వలలో జిక్కిన పావురాల మాదిరి వ్యక్తిగత ప్రయత్నాలుగా నిలచి, ఫలవంతాలు కాలేక పోయాయని, అవి సమష్టిగా ప్రయత్నించి వలతో సహా ఎలా ఎగిరి పోగల్గినవో, ఆ విధంగానే మనప్రయత్నాలు కూడా సుసంఘటితం కావాలని సూచించారు.

6-10-74 న తిరుపతి త్యాగరాజ మందిరంలో జరిగిన ఈ సభలో శ్రీ పెజావర్‌స్వామి, పాశ్చాత్య సంస్కృతి పట్ల ప్రజల అంధానుకరణను నిరసించి ఈనాడు హిందూసమాజానికి, ఆంతరంగిక భద్రతే కరువైందని అన్నారు.

ఆరోజు ఉదయం స్వామివారు, పలువురు పుర ప్రముఖులు వెంటరాగా, పట్టణంలోని మురికి వాడలను సందర్శించారు.

బ్రహ్మోత్సవం

నారాయణవర గ్రామంలో వెలసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక ప్లవోత్సవము (తెప్ప) నారాయణవరగ్రామంలో 25-11-74 నుండి 29-11-74 వరకు జరుగగలదు. ఇందులో మొదటి మూడురోజులు శ్రీరామ, శ్రీకృష్ణస్వామి వారికిని, (వారి వారి దేవేరులతో సహా) ప్లవోత్సవం జరుగుతుంది. మిగిలిన మూడు రోజులు పద్మావతీ సహిత వేంకటేశ్వరస్వామి వారికి ప్లవోత్సవం జరుగుతుంది.

తిరుమల చరిత్రకు, నారాయణవర గ్రామానికి చాలా సన్నిహిత సంబంధం వుంది. సప్తాచలవాసియైన శ్రీ వేంకటేశ్వరస్వామి, ఆకాశరాజుకుమార్తె పద్మావతిని పరిణయమాడిన దివ్యస్థలంగా ఈ క్షేత్రానికి ప్రశస్తి.

వేదనారాయణస్వామి వెలసిన నాగలాపురం నుండి ఈ నారాయణవరం మీదుగా తిరుమలకు సరాసరి బస్సు సౌకర్యం ఉంది.

విజయదశమి కానుక

రేణిగుంట తిరుపతి మధ్యనున్న స్కూటాకార్ సంస్థవారు తమతొలినిర్మాణంకారును 25-10-74 న శ్రీవేంకటేశ్వరస్వామి వారికి సమర్పించారు దేవస్థానం పక్షాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పి అన్నారావు ఈ కారునుస్వీకరించారు.

దీపావళి

— శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ,
తిరుపతి.

ఈ పేరన్నంతనే చిన్నపిల్లలకు పెద్దసంబరము; క్రొత్తఅల్లుండ్లకు దున్నక చల్లక పండేపంట; టపాకాయలంగడ్లవాళ్లకు లాభసాటి బేరము; జవుళీవాళ్లకు ముల్లెమూట; దర్జీవాళ్లకు ముడుపులు చెల్లించే శివరాత్రి; అక్కడిక్కడకేగు వారికి వీథుల్లో పోవడానికి ప్రాణభయము; అన్ని వీథులలో మెరుపులతో సరసాలాడే ఫిరంగిమ్రోతలు; సాధారణకుటుంబాలలోని యింటిపెద్దలపాలికి అప్పిచ్చువారు బలిచక్రవర్తులు; వారికి వడ్డీ లోకపదార్థమేగాదు; ప్రతియింటా పండుగవంటల పరిమళములు; ఓహో! చెప్పవలసిన దేమున్నదిలే యింక.

ఉషః స్నానానంతర మక్కడక్కడ నరకాసుర వధ ఘట్టములు చదివేవారున్నారు. ఈ పండుగంతా నరకాసుర ప్రీత్యర్థమో, నరకాసుర జ్ఞాపకార్థమో, నరకునకు భగవంతుడిచ్చిన వరప్రసాదముగనో చాలమంది భావించుట గలదు.

కానీ, ఈ పర్వమునకు నరకాసురునకు సంబంధము గలదా? లేకున్న నీ ప్రథయెట్లువచ్చినది? దీపావళికి టపాకాయలకు సంబంధమున్నదా? ఆ టపాకాయలంతా నరకునిపై సత్యాకృష్ణులు ప్రయోగించిన బాణజ్యోతులేనా? అను విషయమిందు చర్చనీయము.

ఇక్కడ 'నరక' పదము నరకాసుర వాచకము గాదు. పాపఫలముగ ననుభవించు 'నరకము' నకు వాచకము. ఈ పర్వమునందలి చిత్రచిత్రదీపకల్పనలో టపాకాయ లెప్పుడు స్థానమును సంపాదించుకొన్నవో చెప్పలేము. ఈ నరకచతుర్దశినాడు, నరకమును బాపుకొనుటకై ఉషఃకాలమున మంగళస్నానము; ఆ నీటిని అపామార్గ (ఉత్తరేణి) యనునోషధితో ఆలోడించుటయు, ఆనాడు జీవత్పితృకుడు గూడ నరక నిస్తారణమునకై యమతర్పణము చేయవలయుననియు ధర్మశాస్త్రములు ఘోషించుచున్నవి. నూతన వస్త్రధారణముగూడ, నరక నిరాస సూచకముగ ధర్మశాస్త్రములు ప్రశంసించియున్నవి. ప్రతిమానవునకు ఆయా సంవత్సర సంపాదితనరకము, స్వాతీ నక్షత్రయుక్త ఆశ్వీయుజ కృష్ణచతుర్దశియం దుషఃకాలమంగళస్నాన యమతర్పణములచే నశించి, వాడు పునర్నవీకృతుడౌననియు, అలక్ష్మీనాశనమునకై ఆనాడు సాయంకాలము లక్ష్మీపూజచేసి మంగళ దీపమాలిక లుంచవలె ననియు ధర్మశాస్త్రపద్ధతి. ఈ విషయము లన్నియు నేడు కేవలము పంచాంగము లందు మాత్రము వ్రాతలో గన్పడు చున్నవి. ఆచారము నందు పై పేర్కొన్న సంబరాలు, టపాకాయలు మాత్రమే మిగిలినవి.

ఇట్లుగాక పై పేర్కొన్నట్లు నరకాసుర ప్రీతియో జ్ఞాపకమో వానికిచ్చిన వరప్రసాదమో యనుకొనుటకు, ఏ పురాణము, ధర్మశాస్త్రముగూడ నాధారముగలేవు. ఇంతకూ వీని ప్రీతియో, జ్ఞాపకమో, వీనికిచ్చిన వరప్రసాదమో యనుకొనుటకు, స్వామియొడిలోనే, ఏ యాయుధములచేతను గాక స్వామినఖములచేతనే మరణమును సంపాదించుకొన్న హిరణ్యకశిపునికంటె వీడేమి గొప్ప; రామ రావణుల కడపటిదినము యుద్ధములో "జేతవ్య

మితికాకుత్థ్సః మర్తవ్యమితిరావణః ” అని యాది కవిచే పరమ పరోక్షభక్తునుగ పేర్కొనబడిన రావణునికంటె వీడేమిగొప్ప; శ్రీకృష్ణుని చక్రము చేత తెగి తనతేజమును కృష్ణునితేజమునందెలయింప చేసిన శిశుపాలుని కంటె వీడేమి గొప్పయని, వీని ప్రీతినో జ్ఞాపకమునో వరప్రసాదమునో లోకము పాటింపవలెను? కాదన్నచో, శ్రీహరి వరాహావతార సందర్భమున ఆస్వామి కరస్పర్శచే భూదేవికి పుట్టినవాడు వీడు. హిరణ్యాక్షవధానంతరము గూడ ఉడుగని కోపముతో స్వామి భూమిని పైకెత్తెను; ఆయాగ్రహసమయస్పర్శచే పుట్టిన వీనికి అవలక్షణ ములే గలిగి, ఆహరి చేతనే సమసినాడు.

ఈ నరకాసుర వధ కథను చెప్పిన పురాణ ములు ప్రధానముగ మూడు. 1. విష్ణుపురాణము 2. భాగవతము 3. హరివంశము. అందు విష్ణుపురాణ ములో నరకాసురవధానంతరము భూదేవి, నర కునిచే హరింపబడిన అదితి కుండలములను గైకొని స్వామినిచేరి, “యదాహముద్ధృతా నాథ త్వయా సూకరమూర్తినా। త్వత్స్పర్శ సంభవః పుత్రస్త దాఽయ మయ్యజాయత ॥ పం—23. సోఽయం త్వయైవ దత్తోమే త్వయైవ వినిపాతితః। గృహాణ కుండలేచేమే పాలయాస్యచ సంతతిమ్ ॥ పం—24. అని నిర్దాక్షిణ్యముగచెప్పి, వీనికొడుకు భగదత్తుడు న్నాడు; వానినికాపాడుమని వేడుకొన్నది. తరువాతి రెండుగ్రంథములునంతే. కావున నరకునిప్రీతి, నర కుని జ్ఞాపకము, నరకునికిచ్చినవరప్రసాద మిత్యాదు లేమీ యెక్కడనూ లేవు; అవికారణముగ నీపండుగ వానికి సంబంధించినదిగాదు. ఇందలి ‘నరక’ పదము భ్రాంతిని గల్గించినది; చిత్రచిత్రదీపస్థాన మున టపాకాయలు నిలిచినవంతే.

మరి నేను చెప్పిన ‘నరక’ (పాపఫల) ప్రాయశ్చిత్తముగ ఆశ్వయుజ కృష్ణచతుర్దశియం దుషః కాలమున స్నానము, యమతర్పణమును, అలక్ష్మీనిస్సరణ సూచకముగ లక్ష్మీపూజ దీపమాలిక లుంచవలెనుటకు :—

1. “ఆశ్వయుక్కృష్ణ పక్షస్య చతుర్దశ్యాంవిధూదయే తిల తైలేన కర్తవ్యం స్నానం నరకభీరుణా”
2. ‘కర్తవ్యం మంగళస్నానంనరైర్నిరయభీరుభిః’
3. చతుర్దశీచాశ్వయుజశ్చ కృష్ణా స్వాత్యృక్ష యుక్తాచ భవేత్ప్రభాతే। స్నానం సమభ్యజ్య నరైస్తు కార్యంసుగంధి తైలేన విభూతికామైః”
4. “ఆశ్వినస్యాఽసితే పక్షే చతుర్దశ్యాం విధూదయే। కర్తవ్యం తిలతైలేన నరైర్నిరయ భీరుభిః”

ఇత్యాదులు కొల్లలుగ ప్రమాణింపవచ్చును. మరియు

“తైలే లక్ష్మీర్జలే గంగా దీపావళ్యాం తథావసేత్”
“అపామార్గం భ్రామయిత్వా” “యః కుర్యా ద్యమతర్పణమ్”

ఇత్యాది స్మృతి వాక్యములును లేకపోలేదు. ఆశ్వీన కృష్ణ చతుర్దశి, అమావాస్య, కార్తిక ప్రతి పత్తు ఈ మూడింటికి కలిపియే దీపావళి యని నామ కరణమట, “దీపావళీతి సంజ్ఞం స్యా ద్భూతాది— త్రిదినం క్రమాత్” అని ప్రమాణము.

ఈ నరక చతుర్దశినాడు ఉషఃకాలమున మంగళ స్నానము, ఆనాటి పగలు యమతర్పణము, ఆనాటి భోజనములో మినప ఆకుకూర, ఆ ప్రదోషమునందు లక్ష్మీపూజ దీపములు చిత్ర విచిత్రములుగ నుంచుట యనునవి ప్రధానములు ఈ చతుర్దశీ అమావాస్యల

యందు ప్రదోషసమయమున కొఱవికట్టెంతో తమ పితృదేవతలకు మార్గదర్శనము చేయవలయునని యున్నది. పితృపక్షమున వచ్చిన పితరులు, మనము చేసిన శ్రాద్ధతర్పణాదులచే తృప్తులై వృశ్చికమాసము వచ్చినచో వారు మరల యమలోకమున నుండ వలయును గాన పైకి ప్రయాణమగుదురు. అట్టి తరి పితృ ప్రీతికరములైన తులామాస కృష్ణ చతుర్దశీ అమావాస్యలందు వారికి మార్గదర్శనార్థమై కొరవులు త్రిప్పి చూపవలెను. యమతర్పణమునకు మంత్రము:—

"యమాయ ధర్మరాజాయ మృత్యవే చాంతకాయచ
వైవస్వతాయ కాలాయ సర్వభూతక్షయాయచ ॥
ఔదుంబరాయ దధ్నాయ నీలాయ పరమేష్ఠినే
వృకోదరాయ చిత్రాయ చిత్రగుప్తాయవై నమః ॥"

ఈ పదునాల్గు పేర్లతో ఒక్కొక్కదానికి మూడేసి దోసిళ్ళ వంతున నూగులుచేర్చి సవ్యముగనే తర్పణము చేయవలయును. యముడు ప్రేతాధిపతి గాన నూగులు. దేవత గావున సవ్యముగను తర్పణము చేయవలయును. తండ్రి బ్రతికియున్న వారు గూడ యమ—భీష్మ తర్పణములు చేయవచ్చును. చేయవలెను.

"జీవత్పితాఽపి వా కుర్యాత్తర్పణం యమ భీష్మయోః" అని ప్రమాణము.

పైమూడు దినములందును ప్రదోష (సాయం) సమయములందు "దీపవృక్షాశ్చ కర్తవ్యాశ్శక్త్యా దేవ గృహేషుచ"

అనియున్నది అందువలననే యిది దీపావళి.

ఈ నాటికిని ఘూర్జర రాష్ట్రమునందు లక్ష్మీపూజ, కొంత దక్షిణాదిన కొఱవులు చూపుట, ఆంధ్రదేశమందచ్చటచ్చట యమతర్పణము నుండుట గమనింప దగిన విషయములను కొందును.

కాలముమారి దీపములకు కొరవులకు బదులుగ టపాకాయలు, దేవతా పితృతిథికి బదులు కేవలము పండుగ దినముగ, పండుగైనందున అల్లుండ్లకధికారము మొదలగునవి సిద్ధించినవి. మనమంతా హిందువులమే.



కాశ్యప జ్ఞానకాండః

— శ్రీమాన్ ఆర్. పార్థసారథి అయ్యంగార్

(గతసంచిక తరువాయి)

అథ ఏకాశీతితమోఽధ్యాయః

నారసింహః—అథ నారసింహశ్చ గిరిజః స్థూణజశ్చేతి ద్వివిధో భవతి. ధర్మతపఃక్షయకరస్య హిరణ్యకశిపోః వధార్థం నారసింహరూపీ గిరేః ప్రాదురభూత్. స గిరిజో నారసింహః. తం దైత్యవధం దృష్ట్వాదేవాః దేవేశస్య 'అహోబల' మిత్యూచుః. తస్మాదహోబల మిత్యేనం ప్రశంసన్తి. తద్దేవస్య ముఖం సింహస్యేవ కేసర సటామండలసహితం చతుర్దంష్ట్రం కరాలం వివృతాస్యం సింహస్యేవ కంఠం చ, నరస్యేవ అన్యద్రూపమ్. భుజాశ్చత్వారః, ద్వౌశంఖ చక్రధరౌ, దక్షిణోఽన్యోదానకరః, వామోఽపి తదూరౌ న్యస్తశ్చ. ఏవం దేవేశం శంఖకున్దేన్దు ధవలం కిరీటమకుటాద్యాభరణయుతం సింహాసనే సుఖాసనేన వీరాసనేన వా సమాసీనం దేవీభ్యాం సహితం రహితం వా కారయిత్వా తత్పృష్ఠపార్శ్వే అనన్తస్య సప్తభిః పంచభిర్వా ఫణైః ఛాదితమౌలిం చతుర్భుజం ద్వాభ్యాం చక్రశంఖధరమన్యాభ్యాం స్వకర్ణౌస్పృశన్తం అనిరుద్ధం అథవా వినా తద్ధైవానన్తఫణైశ్చ ఛాదితమౌలిం నారసింహ దేవం కారయిత్వా

తా॥ నరసింహావతారము గిరిజము స్థూణజమునని ద్వివిధమగుచున్నది. ధర్మ తపః క్షయకారుడగు హిరణ్యకశిపుని వధించుటకై భగవానుడు గిరినుండి యవతరించెను. కావున గిరిజ నారసింహుడని వ్యవహరింపబడును. ఆతడు హిరణ్యకశిపుని సంహరించి నప్పుడు సేవించిన దేవతలు ఆశ్చర్యచకితులై 'యేమిబల' మని యనుకొనిరి. దానిచే ఈయనను అహోబలమని కూడ వ్యవహరింతురు. నారసింహుని ముఖము సింహముఖము వలె కేసరసటామండల సహితమై, నాలుగు కరాలదంష్ట్రములు తెరచిననోరు సింహమువలె కంఠముకలిగి, తక్కిన అవయవములు నరునికివలె ఉండును. భుజములు నాలుగు; రెంటిలో శంఖచక్రములు, క్రింది భుజములలో కుడిచేయి అభయదానమిచ్చునదియు, రెండవది ఊరువులందుంచబడినదియునగును. ఇట్టి మూర్తి శంఖకుందేందు ధవలవర్ణము కలిగి, కిరీటామకుటాద్యాభరణములతో కూడియుండి, సింహాసనమందు సుఖాసనముగనో వీరాసనముగనో శ్రీ భూదేవులతోకూడిగాని దేవేరులు లేకుండగాని ఆసీనుడై యుండును. దేవుని పృష్ఠభాగమందు యేడు లేక ఐదు పడగలతో ఛాదితమగు శిరముగల్గి చతుర్భుజములలో రెంటిచే చక్రశంఖములను, మిగిలిన రెంటితో తన కర్ణములను స్పృశించునట్లు అనిరుద్ధమూర్తినిగాని, అనిరుద్ధమూర్తిలేని పక్షములో సప్తపంచఫణములతో కప్పబడిన శిరసు కలిగినట్లుగా నారసింహునేగాని చేయవలెను.

సింహాసనాదధస్తాత్ దక్షిణతః తథావర్ధమానం నవతాలమానేన బ్రహ్మాణం చతుర్భుజం ద్వాభ్యామక్షమాలాకుండికాధర మన్యాభ్యాం ప్రాంజలీకృతం అభయకట్యవలంబనకృతం వా జటామకుటయుతం, వామే చ తథా వర్ధమానమీశం చతుర్భుజం ద్వాభ్యామక్షమాలా పరశు ధరం అన్యాభ్యాం ప్రాంజలీకృతం వా అభయకట్యవలంబనకృతం జటామకుటయుతం పూజకౌ యజ్ఞతీర్థౌ చ పూర్వవత్.

తా॥ సింహాసనమునకు క్రింది భాగమునందు నవతాలమానముచే బ్రహ్మను దక్షిణమందును, ఈశుని వామభాగమందును చేయనలెను. చతుర్భుజములలో రెంటియందు అక్షమాలాకమండలములు, తక్కిన రెంటితో ప్రాంజలియుతముగగాని అభయకట్య వలంబితములుగా గాని, బ్రహ్మను, ఈశ్వరుని చతుర్భుజముల రెంటిలో అక్షమాలను పరశును, మిగిలినవాటితో ప్రాంజలిగనో అభయకట్యవలంబితములుగను జటామకుటయుతునిగను చేయునది, యజ్ఞతీర్థులను పూజకులను పూర్వమువలెనే చేయునది.

ఏవం మార్కండేయభృగూ వాహనం సామవేదం శ్యామవర్ణం శైషికం రక్తాభం ఖూతీశం చ తత్ స్థానే కారయేత్. ఏవం గిరిజం నారసింహం శత్రువస్యు విజయార్థీ పరాజితత్వ సర్వోపద్రవనాశ కామో వా పర్వతాకృతికే శ్రీప్రతిష్ఠితకే నన్ద్యావర్తకే సర్వతోభద్రకే స్వస్తికే వా విమానే తదుపరితలే ప్రతిష్ఠాప్యార్చయేత్.

తా॥ మార్కండేయ భృగువులను పూజకమునులుగను, సామవేదమును వాహనముగను, శ్యామవర్ణముగా శైషికుని, రక్తవర్ణముగ ఖూతీశునిచేయుచది. వారి వారి స్థలము లందు ప్రతిష్ఠించునది. ఇట్లు గిరిజ నారసింహమూర్తిని శత్రువిజయము నర్థించువారును పరాజితత్వమునొంది, అట్లు సర్వోపద్రవములు నశించి పోవలయునని కాంక్షించెడి వారును, ఎవ్వరైనను పర్వతాకృతికము శ్రీప్రతిష్ఠితకము నన్ద్యావర్తము సర్వతోభద్రమునను విమానములలో నొకదానియందు ఊర్ధ్వతలమందు ప్రతిష్ఠింపజేసి అర్చించవగును.*

జగతామిన్ద్రాది దేవానాం చ పీడాకరహిరణ్యవధార్థం భక్తరక్షణార్థంచస్తూణాదావిరభూత్ స్థూణజో నారసింహః. తత్కాలేచ హిరణ్యవధం దృష్ట్వా దేవేశస్య దేవా "మహాబల"మిత్యూచుః. తస్మాత్ మహాబల మిత్యేనం ప్రశంసన్తి.

తా॥ జగములన్నిటికిని అట్లే ఇంద్రాదిదేవతలకు పీడాకరుడగు హిరణ్యుని సంహరించుటకును, భక్తుని రక్షించుటకును భగవానుడు స్తంభమునుంచి ఆవిర్భవించెను. ఆ సమయమందు దర్శించిన దేవతలు 'బలేబలము' అని కొనియాడిరి. ఆ కారణముచేత నీ నారసింహుని 'మహాబలుడ'నియు చెప్పుదురు.

ఉపధానరహితే సింహాసనే సమాసీనస్య అతితీక్ష్ణనఖయుత దీర్ఘపాణియుతాః భుజాశ్చత్వారః, ద్వౌ చక్రశంఖధరౌ వినా వాపి. తదా ఉద్ధృతో దక్షిణః. అన్యః దానకరః. వామః ప్రబద్ధః తదూరౌ న్యస్తః. ముఖమన్యద్రూపం చ పూర్వవత్. మహాకోపయుతం దేవం, తన్మకుటోపరి ఛత్రం రక్తవర్ణం, భిత్తిపార్శ్వే పూర్వవచ్చామర ధరౌ కిష్కింధ సుందరౌచ కారయిత్వా సింహాసనా దధస్తాత్ దక్షిణ వామయోశ్చ 'ప్రభో! కోపముపసంహర' ఇతి దేవేశముద్వీక్ష్య వన్దమానౌ బ్రహ్మేశ్వరౌ చ పూర్వవత్ కారయిత్వా, దక్షిణే ప్రాంజలీకృతాం శ్రియం దేవీం, వనమానం ద్విహస్తం ప్రహ్లాదంచ వామే, పూర్వవత్ తత్తత్ స్థానే అన్య పరివారాంశ్చ కారయేత్.

తా॥ ఉపధానహీనమగు సింహాసనము నందాసీనుడగు నారసింహునకు అతి తీక్ష్ణములగు నఖములు కలిగిన చేతులుగల నాల్గు బాహువులు, వానిలో రెండు చక్ర శంఖములు ధరించినవై యుండును. శంఖ చక్రములు లేని పక్షముకూడ ఉన్నది. ఆ పక్షములో దక్షిణ భుజము ఉద్ధృతముగను దానకరముగ నుండును. వామకరము బాచబడి, ఊరుప్రదేశమున నుంచబడును. ముఖము ఇతర రూపము అంతయు వెనుక చెప్పిన గిరిజ నరసింహుని రూపమువలె నుండును. మహా కోపముతో కూడిన రూపము, కిరీటముపైన రక్త వర్ణమగు ఛత్రము, భిత్తి పార్శ్వమందు చామరములను ధరించిన కిష్కింధ సుందరులను చేయవలెను. సింహాసనము క్రింది భాగమున దక్షిణ వామపార్శ్వములందు 'ప్రభో! కోపము నుపసంహరించుము' అని ప్రార్థించుచు భగవానుని ముఖమండలమును చూచుచున్నట్లు బ్రహ్మరుద్రులను పూర్వమువలె చేయునది. అట్లే దక్షిణ పార్శ్వమందు ప్రాంజలీకృత హస్తములతోకూడిన శ్రీదేవిని, వామపార్శ్వమందు ద్విహస్తుడై నమస్కారము చేయుచున్న ప్రహ్లాదుని చేసి, పూర్వము చెప్పిన యితర పరివార దేవతలను ఆయా స్థానములందు నిర్మించునది.

అథవా శ్రీదేవీం ప్రహ్లాద నారద లోక పాలాన్ భిత్తౌ సముల్లిఖేత్. ఏవం స్థూణజం నారసింహం అధివ్యాధి భీతి వినాశార్థీ జయ కీర్త్యాయుష్యకామః వా మహాపద్మే స్వస్తికే పద్మభద్రకే వా విమానే తదుపరితలే ప్రతిష్ఠాప్యార్చయేత్,

తా॥ అట్లుకాక శ్రీదేవిని ప్రహ్లాద నారదలోకపాలురను భిత్తియందు లిఖియించవచ్చును. ఈ విధమైన స్థూణజ

* గమనిక :— (ప్రథమ ముద్రణమందు ఇంతటితో 80 అధ్యాయము ముగిసినది)

నారసింహమూర్తిని ఆధివ్యాధిభయ నాశమును కోరు వాడును, జయము కీర్తి ఆయుష్యములను కోరువాడును, ఎవ్వరైనను మహాపద్మము స్వస్తికము పద్మ భద్రకము ఈ విమానములందు ఊర్ధ్వతలమందు ప్రతిష్ఠింపించి అర్చించునది.

ఏతయోః నారసింహయోః ఆహవనీయే ప్రధానాగ్నౌ హౌత్ర ప్రశంసనమావాహనాదీని చ కుర్యాత్. 'అహో బలం సర్వబలం బలాతిబల మనన్తబల' మితి గిరిజం పురా బ్రహ్మా సమర్చయత్. 'సుధృతిం సర్వాధారం కామబల మమోఘజేతారం' ఇత్యేనం రుద్రః. 'కర్మ బలం అనాథబల మనన్తబలం అచిన్త్యబల మర్దనం 'ఇతీ న్ద్రః, అన్యే మునయః అభ్యపూజయన్. తస్మాదేతైః ద్వాదశ నామభిః గిరిజ నారసింహస్యావాహనాదీని.

తా॥ ఉభయ నారసింహులకు ఆహవనీయము ప్రధా నాగ్ని యగును. దీనియందు హౌత్రప్రశంస నావాహనా దుల చేయునది బ్రహ్మరుద్రేంద్రులు వీరిని స్తుతించిన చతుర్నామములు పండ్రెండు సంఖ్యచే ఆవాహనము విహితము.

'నారసింహం తపోనాథం మహావిష్ణుం మహాబల మనన్తబల' మితి స్థూణజం సర్వేఽభ్యపూజయన్. తస్మాదేతైః పంచనామభిః స్థూణజ నారసింహస్యావాహ నాదీని. బ్రహ్మేశానిరుద్ధ శ్రీనారదయజ్ఞ తీర్థలోకపాలాద్యన్య పరివారదేవానాం పూర్వవత్.

తా॥ నారసింహునకైదు నామమంత్రములు చెప్పబడి నవి. బ్రహ్మ, రుద్ర అనిరుద్ధ శ్రీనారదయజ్ఞ తీర్థలోక పాలాదులు అన్యపరివార దేవతలకావాహనాదులు పూర్వము చెప్పబడినవి.

'ప్రహ్లాదం దైత్యపతిం విష్ణుభక్తం మహామతి' మితి ప్రహ్లాదస్య 'సామవేదం శాన్తిం సుఖం గురుపూర్వంఉదార ధియ' మితి సామవేదస్య 'భూతీశం దివ్యరాశిం సర్వలోక సుఖావహం సర్వవిఘ్నవినాశన' మితి భూతీశస్య ఆ వాహనాదీని. పారమాత్మిక మన్త్రేషు 'యోవాన్నృసింహ' ఇత్యష్టాధిక శతమావర్త్య జుహుయాత్. అన్యాని పూర్వ వత్. హవిర్నివేదనే బలిదానే చ పాయసం శ్రేష్ఠమితి విశేషః.

ఇత్యార్షే శ్రీవైఖానసే భగవచ్ఛాస్త్రే కశ్యపప్రోక్తే జ్ఞానకాండే నారసింహ విధి ప్రతిష్ఠాక్రమలక్షణం నామ ఏకాశీతితమోఽధ్యాయః

తా॥ ప్రహ్లాదుడు సామవేదము భూతీశుల చతుర్నామ మంత్రము లిందు చెప్పబడినవి. పారమాత్మిక మందలి 'యోవాన్నృసింహ' మంత్రమొక్కదానిని అష్టోత్తరము ఆ వృత్తిచేసి, హోమము చేయునది. ఇతరకలాపమంతయు పూర్వమునందువలె నిర్వర్తించవలయును. హవిర్ని వేదనమునందుగాని బలిదానమునందుగాని పాయసము ఉత్తమము. (సశేషము)

ఇది యెనుబది ఒకటవ అధ్యాయము



చందాదారులకు విజ్ఞప్తి

సప్తగిరి మాసపత్రిక సంవత్సరము చందా రు. 5/-

చందాదారుల చందానంబరులు మార్చబడినవి. చందాదారులు తమ జర్నలుకు చుట్టబడిన అడ్రసు రేపరుపైగల చందా నెంబరు తమ కొత్త నెంబరుగా గుర్తించవలయును. ఉత్తరప్రత్యుత్తరములలో తమ కొత్త నెంబరు తప్పక గుర్తింపవలయునని మనవి.

సప్తగిరి మాసపత్రిక చందాదారులలో ఈదిగువ పేర్కొన్నసంఖ్య వారి చందా 30-11-74 తేదికి అంతమగును. చందాదారులు ఈ విషయమును గమనించి M. O. ద్వారా దిగువ పేర్కొనిన ప్రకారము, మనియార్డరు కూపనునందు తమచందా సంఖ్య పూర్తివిలాసమును పేర్కొని, త్వరలో చందా పంపనియెడల ఆ తేదీ దరిమిలా పత్రిక పంపబడదు.

46	346	735	1203	1939	1960	1980	2000	2021	2041	2064
71	352	740	1353	1940	1961	1981	2001	2022	2042	2065
137	354	741	1385	1941	1962	1982	2002	2023	2043	2066
141	360	747	1392	1942	1963	1983	2003	2024	2044	2067
148	389	765	1441	1943	1964	1984	2005	2025	2045	2068
189	393	791	1918	1944	1965	1985	2006	2026	2046	2069
190	405	793	1921	1945	1966	1986	2007	2027	2047	2070
193	469	800	1923	1946	1967	1987	2008	2028	2048	2071
207	476	901	1925	1947	1968	1988	2009	2029	2049	2072
221	478	906	1926	1948	1969	1899	2010	2030	2050	2073
246	486	913	1927	1949	1970	1990	2011	2031	2051	2074
252	505	927	1928	1950	1971	1991	2012	2032	2052	2075
268	537	930	1929	1951	1972	1992	2013	2033	3053	2076
293	581	1014	1930	1952	1973	1993	2014	2034	2054	2091
303	592	1048	1931	1953	1974	1994	2015	2035	2055	2131
304	600	1088	1933	1954	1975	1995	2016	2036	2056	2132
309	652	1093	1934	1955	1976	1996	2017	2037	2057	2134
311	674	1116	1936	1956	1977	1997	2018	2038	2059	2135
312	679	1124	1937	1958	1978	1998	2019	2039	2060	2140
329	724	1197	1938	1959	1979	1999	2020	2040	2061	

రు. పై

5-00

మాసపత్రికకు సంబంధించిన చందాసొమ్మును మనియార్డరుల రూపమున 'సంపాదకుడు టి. టి. దేవస్థానం, తిరుపతి,' అను చిరునామాకే పంపవలయును చెక్కులు అంగీకరింపబడవు. ఇతర చిరునామాలకు చెల్లించబడు సొమ్ము విషయమున జరుగగల జాప్యమునకు పత్రిక కార్యాలయము ఎంతమాత్రమును బాధ్యత వహించదని గమనింప ప్రార్థన.

సంపాదకుడు.



ఆదికాలపు కొన్ని వైష్ణవ మత తత్త్వ పరిస్థితులు

(గతసంచిక తరువాయి)

— శ్రీ డి. సత్యనారాయణ
తిరుపతి

కొన్ని వైష్ణవ మత పూర్వదర్శనములు — అవస్థలు

పురాణములు:— శ్రీ భాగవత పురాణముకూడ యతుల తెగను 8 ఎనిమిది విభాగములు చేసి చెప్పును. అందులో వైఖానసులు ఒక విభాగముగ జెప్పబడిరి.[81] దీనిపై వ్యాఖ్యాత శ్రీధరాచార్యులును ఈ వైఖానస శబ్దమును ప్రత్యేక వైష్ణవ యతులను గూర్చి చెప్పినట్లెక్కడను సూచింపలేదు.[82] తమ కొఱకై యేదియు వండుకొనని వనవాసుల తెగకు చేర్చబడిరి. భాగవత పురాణములలో మఱొక శ్లోకమున వైఖానస శబ్దమును పవిత్రమశాఖా విభాగమగు వైష్ణవ వర్గమున చెప్పబడెను.[83] భాగవత పురాణ వ్యాఖ్యాత శ్రీధరుడు దానిపై వివరించుచు వైఖానసులు కఠినవ్రతా చరణమునకు అలవాటు పడిన వనవాస తపస్వులని చెప్పెను. అవరోహణ క్రమములో ఈ తెగలో మొదట పేర్కొనబడినది ఆటంకములకు, అవాంతరములకు లొంగని అదభ్యశాఖ[84]

భాగవతపురాణము యోగులచే సామాన్యముగా ఆచరింపబడు కఠినవ్రతములబట్టి ఆవర్గమును ఇట్లు వర్గీకరించి చెప్పును. (a) ఫలమూలములను మాత్రము తినువారు. (b) ఎండుటాకులపైననే అధారపడి జీవించువారు (c) కొన్ని పక్షములు నీరు మాత్రమే త్రాగుచు, కడపట (d) వాయుభక్షకులుగా శ్వాసకార్యము మాత్రము చేయుచు అంతిమదశకు పూర్వము తీక్ష్ణమగు గ్రీష్మ తపమున పంచాగ్ని మధ్య నిలచుచు, అంత్యమున శీతకాలమున కంఠదఘ్నమగు నీట నిలువువారు.[85]

విష్ణుపురాణము

విష్ణుపురాణము కూడ వైఖానస శబ్దమును పరిపూర్ణ శ్రమణదశ పొందక యున్నట్టి వృత్తిగల వ్యక్తికి నుపయోగించినది.[86] వైష్ణవకూట చంద్రిక యను వ్యాఖ్యానమునందు పైశ్లోకమును వివరించుచు వైఖానసుడు ఒక సామాన్య మేకాంతవిరాగియను చెప్పుచు దానిని గురించి

---

81. వైఖానస వాలఖిల్యౌ దుమ్బరాః ఫేనపాః వనే। న్యాసే కుటీచక పూర్వం వహ్వోదో హంస విష్క్రియౌ॥
భాగవత III 12—43

82. వనేస్థితాశ్చత్వారః। తత్ర వైఖానసాః అకృష్టపచ్య వృత్తయః॥
భాగవతముపై శ్రీధర వ్యాఖ్యాత III 12—43

83. తత్రాప్యదాభ్యనియమో వైఖానససుసమ్మతే। ఆరబ్ధ ఉగ్రతపసి యథా స్వవిజయే పురా॥
భాగవతము IV 23—3

84. వైఖానసా వానప్రస్థానాం సుసమ్మతే। ఉగ్రేతపస్యారబ్ధే ప్రవర్తః క్రమాన్నసిద్ధేన॥
భాగవతము శ్రీధర పండితుడు IV 23—3

85. కన్దమూల ఫలాహారః శుష్కపర్ణాశనోక్వచిత్, అబ్భక్షః కతిచిత్ పక్షాన్ వాయుభక్ష స్తతః పరమ్।
గ్రీష్మేపంచాతపా వీరో వర్షాస్వాసారషాణ్మునిః, ఆకణ్ఠమగ్నః శిశిర ఉదకే స్థండిలే శయః॥
భాగవతము IV 23—5—6

86. వైఖానసం వాసి భవేత్పరివ్రా డథవేచ్ఛయా। పూర్వసంకల్పితం యాదృక్ తాదృక్ కుర్యాన్నరాధిప॥
విష్ణుపురాణ III 10—15

యితరులకు ప్రత్యేక విశేషార్థమున్నట్టు తెలుపు ఎట్టి యర్థమును వివరించలేదు. విష్ణుపురాణము (IV. 2. 130.) అందు మరల ఈ వైఖానస శబ్దము నుపయోగించి యీ దశలోని జీవితమునకు కొన్ని విధ్యుక్తధర్మ సమూహము నంటకట్టినది వ్యాఖ్యానమున నేమియు చెప్పలేదు.

వాయుపురాణము

వాయుపురాణముకూడ వైఖానసుని అడవులందు వ్రతము లాచరించు నొక ఏకాంత విరాగిగా వర్ణించుచున్నది. [88] బ్రహ్మాండపురాణము వాయుపురాణము దీనినే పునరుక్తి చేయుచున్నవి.

స్వర్ణమయ యజ్ఞశాలను దురాక్రమణ చేసిన కారణమున పురూరవచక్రవర్తి చంపబడెను. ఇతని కుమారుడు నహుషుడు తండ్రి యాస్థానమున రాజయ్యెను అతడు మతపురోభివృద్ధి కొఱకు ఒకయజ్ఞమును ప్రారంభించెను. అందు పాల్గొని ప్రకాశించిన వారిలో వైఖానసులు, వాలఖిల్యులు, మరీచకులు మొదలగు వారుండిరి.

దేవీ భాగవతము

దేవీ భాగవతమున నొక్కచోట నీ వైఖానస శబ్దము సకృత్తుగ నుపయోగింపబడి శాక్తసంస్థకు విరుద్ధమగు నొక నిరిష విశేషార్థముతో జెప్పబడెను.

బ్రహ్మాండ పురాణము

బ్రహ్మాండ పురాణము వైఖానసులకు ఒక యుదార స్థానము నొసంగినది: వైఖానసులు ఇతర భిక్షుక శాఖలవలె సాహచర్యముచే ఇతర సమాన దోషభూయిష్ఠమగు అవగుణములకు చిక్కనివారు. వైఖానసుడు పదవవంతు గౌరవపాత్రులలో నొకడు [91] (చూ. 45)

బలాత్కారముగ సువర్ణయజ్ఞవాటమును గ్రహించి నందుకు మునులచే చంపబడిన పురూరవుని కుమారుడును, నహుషుని చేయు యజ్ఞవర్ధనమున యజ్ఞమును దర్శింప వచ్చినవారిలో వైఖానసులు నుండిరని తెలువబడెను. [92]

బ్రహ్మాండపురాణమును వాయుపురాణపు 59.-24 [93] న చెప్పబడిన దానినే ఉద్ధరించి చెప్పును. ఈ విషయము ఆ శ్లోకము పురాతనమై యీ రెండు పురాణములును ఒకే మూలమునుండి గ్రహించినట్లు కనబడుచున్నది.

వైఖానసశాఖకు చేరిన యనేకులపేర్లు జన్మక్రమమున వ్రాయబడినవికాని మరీచి, అత్రిపేర్లు మాత్రము తదనంతరము వచ్చి బ్రహ్మాండ పురాణ III. 1. 43. మఱియు III. 1. 44. ల బ్రహ్మ కుమారుడు మరీచి యనియు చెప్పబడెను. మరీచి, భార్గవ, అంగిరస, పౌలస్త్య, పులహ, వశిష్ట, అత్రేయ యని 7 ఏడు పేర్లు పఠింపబడియున్నవి. [94]

---

87. తత్రాప్యను దినం వైఖానస నిష్పాద్యమశేషక్రియా కలాపం నిష్పాద్య క్షతసకలపాపః.
పరిపక్వ మనోవృత్తి రాత్మన్యగ్నీన్ సమారోప్య భిక్షురభవత్। విష్ణుపురాణ IV 2—13

88. సాధనాత్తపసోఽరణ్యే సాధు వైఖానసస్మృతః। యతమానో యతిస్సాధు స్మృతో యోగస్య సాధనాత్ ॥
వాయుపురాణ 59-24

89. వైఖానసైః ప్రియసఖైః వాలఖిల్యైర్మరీచికైః। అన్యైశ్చ ముని భిర్జుష్టం సూర్య వైశ్వానర ప్రభైః ॥

90. తప్త ముద్రాంకితా యేచ వైఖానస మతానుగాః। దేవి భాగవత X 1. 31

91. సేవకః పురసంస్థశ్చ కుగ్రామస్థోఽభిశస్తకః వైద్యో వైఖానసః శైవో నారీజీవోఽన్న విక్రయీ ॥
బ్రహ్మాండ పురాణ IV 8—44

92. విశ్వం సిసృక్షమాణానాం పురా విశ్వసృజామివ। వైఖానసైః ప్రియసఖైర్వాలఖిల్యైః మరీచిభిః. బ్రహ్మాండ 1. 2. 27

93. 88 వ సూచికలో చెప్పబడిన శ్లోకము (Verse given in foot note No. 88)

94. మరీచిర్భార్గవ శ్చైవ తథైవాంగిరసోఽపరే పౌలస్త్యః పౌలహశ్చైవ వశిష్ఠశ్చైవ విశ్రుతాః। III 1—50
అత్రేయాశ్చగణాం ప్రోక్తాః లోకవర్ధనాః ॥ III 1—51

బ్రహ్మాండ పురాణము వైఖానసుల మూలచరిత్రను గుఱించి చెప్పును. యజ్ఞ భస్మమునుండి యనేక మహర్షుల తెగలు ఉద్భవించిరి. వారిలో వైఖానసతెగ యొకటి. వైఖానసులు కఠినవ్రతాచార సంపద గలిగి వేదవిజ్ఞానము ననుసరించి యుండిరి.[95] బ్రహ్మాండ పురాణము IV 8. 44 నందు వైఖానసుల గుఱించిన సందర్భమును గలదు. ఇచ్చట ఈ శబ్దమును ఒక వీర వైష్ణవశాఖకు చెందిన యర్థమున నుపయోగింపబడెను. బ్రహ్మాండ పురాణమున ఈ శబ్దము యజ్ఞభస్మముపై వ్యపోహిసీ స్థానమున పుట్టిన భగవత్ప్రచారకులు అను అర్థమున కూడ ఉపయోగింపబడినది.

మత్స్యపురాణము

మత్స్యపురాణము మలయ పర్వతములమీద తమ భార్యలతో నుండి వైఖానస స్మృతి ప్రకారము కఠిన తపోనియమముల చేబట్టియుండిన తెగజనులను చెప్పును. ఏతద్విషయము వైఖానస జాతి జనులకు ఒక ప్రత్యేక, లేక విశిష ధర్మశాస్త్రముండెననియు, వారు తమభార్యలతో గూడి జీవించిరనియు సూచించును.[96]

మత్స్యపురాణము వైఖానస శబ్దమును మఱియొక సందర్భమున నిర్వచించెను. ఇది వాయుపురాణముచే 59_24 లో చెల్పబడిన భావమునే తాల్చియు కొంత మట్టు పాఠభేదముకలది.[97] మత్స్యపురాణముకూడ వైఖానస తపస్విదశసా మాన్యసాధుదశకంటె యున్నతమైన దిగా విశదీకరించును. సాధు తపస్వి యోగ సంబంధ వ్రతములను ధ్యానమును చేబట్టును. అయితే వైఖానసుడు యోగమున సాధకుడై పూర్ణసిద్ధిని పొందిన తరువాత కఠినతరనియమ తపస్సులకు పూనుకొనును.

శ్రీ అనంతభట్టుని విధాన పారిజాతము పాంచరాత్రము, భాగవతము అని రెండు వైష్ణవ విధానములను గుఱించి చెప్పును. ఇచట భాగవత శబ్దము వైఖానస వర్గమును తనలో చేర్చుకొనును. ఇది భగవానుడగు కమలాపతిచే సూటిగా వైదికాధ్యయన క్రమ విదూరులైన జనుల ప్రయోజనము కొఱకై చెప్పబడెను.[98] మత వాఙ్మయ సంబంధమైన నూట ఎనిమిది (108) సంహితలను పరిగణించిన పాంచరాత్ర సారస్వతము వైఖానస శాఖా వాఙ్మయమును చేర్చిచెప్పదు. కావున మనము వైఖానస పద్ధతి యొక విశిష్ట వైష్ణవ వర్గముగ స్వతంత్ర మూలముగలదై యావిర్భవించెనని సులభముగ ఊహింపవచ్చును.

కాళిదాస మహాకవియు ఈ శబ్దమును సముచిత గౌరవ ప్రతిష్ఠలతో ముని అను సామాన్యార్థమున ప్రయోగించెను.

---

95. జాతాశ్చ భస్మనోహ్యన్యే బ్రహ్మర్షి గణ సమ్మతాః వైఖానసా మునిగణాస్తపశ్శ్రుతి పరాయణాః
బ్రహ్మాండ 3-1-56, 57

96. మలయస్యైక దేశేతు వైఖానస విధానతః । స భార్యాసంవృతో విప్రైస్తపశ్చక్రే సుదుష్కరమ్ ॥ మత్స్య 61-41

97. దివ్యానాం చ సుసాధూనాం బ్రహ్మచారీగురోర్హితః। కారణాత్సాధనాంచైవ గృహస్థస్సాధురుచ్యతే ॥
తపస్వీచతథారణ్యే సాధువైఖానసస్మృతః। యతమానోయతిః సాధుః స్మృతో యోగస్య సాధనాత్॥ మత్స్య144. 21. 22

98. పాంచరాత్రం భాగవతం తన్త్రం వైఖానసాభిధమ్ । వేద భ్రష్టాన్ సముద్దిశ్య కమలాపతి రుక్తవాన్॥
అనంతభట్టుని "విధానపారిజాత" ము పుట 519

99. తతః ప్రవిశతి ఆత్మనా తృతీయో వైఖానసః। వైఖానసం కిమనయాప్రత మా ప్రధానాత్॥
వ్యాపారరోధిమదనస్య నిషేవితవ్యమ్. శాకుంతలమ్ 1. 26

భట్టికావ్యముకూడ వైఖానసశబ్దమును ఉపయోగించును. వ్యాఖ్యాత ఆశబ్దమునకు జీవితపు మూడవదశయందున్నవారిని వివరించును.[100] భట్టి III 41 లో వివిధ మునులను పేర్కొనును అయితే వైఖానస అను ప్రత్యేక వర్గము వారిని తెలుపు శబ్దమును గణింపదు.[101]

త్రికాండ శేష నిఘంటువు ఈశబ్దమును తపోనియమములచే విఖనసుడు అగు బ్రహ్మను తెలిసినవాడు అను నర్థమును బడసియున్నది.[102] ఇతర నిఘంటువులందును వైఖానస శబ్దము ఒక విశిష్ట వర్గమునకు జెందిన నిర్దిష్ట శాఖాజనులని అంగీకరింపఁగిన ప్రత్యేకశాఖ శబ్దముగా వివరింపబడలేదు.[103] మఱియు సామాన్యముగా ఈశబ్దము మూడవ యాశ్రమ జీవితము గడుపుచున్న జనులుగాను వనవాసు లగుటకై గృహములను త్యాగముచేసిన వారికిని ప్రయోగింపబడెను.

మనుస్మృతియందుకూడ వైఖానస శబ్దము తపస్వితత బోధకులను అర్థమున నుపయోగింపబడినది. ఈశబ్దమును నిర్వచించుచు మనుస్మృతి వైఖానసులు కేవలము పూలు పండ్లపై యావత్ జీవితమును గడుపువారిని, అదియు వారు తినుటకై పుష్పఫలములను కోసి కొనక తమంతకు పండి పక్వమై తొడిమవీడి రాలి వేఱుపడిన పూలుపండ్లను మాత్రమే తినువారని చెప్పును.[104]

100, వైఖానసేభ్యః శ్రుతరామ వార్తః. అభ్రంలిహాగ్రం రవిమార్గ భృంగమ్, తతో విశంజాన పతత్రి పంఘమ్। ఆనం హిరేఽద్రిం ప్రతిచిత్రకూటమ్॥ భట్టి III—4?

101. వాచంయమాన్ స్థండిల శాయినశ్చ, ఆధ్యాపయన్తం వినయాత్ ప్రణేముః, యుయుక్షమాణా ననిశం ముముక్షూన్। పద్గా భరద్వాజ మునిం సశిష్యమ్॥ భట్టి III—41

102. విఖనసం బ్రాహ్మణం వేత్తి,

103, (ఎ) వానప్రస్థో వైఖానసోఽగ్రహీ
(బి) వైఖానసో వానప్రస్థో భిక్షుః సన్యాసినోయతిః — అభిధాన చింతామణి 3–473
(సి) వైఖానసో వనేవాసీ వానప్రస్థశ్చ తాపసః — వైజయంతికోశ పుట 93 శ్లోకసంఖ్య 124 or III బ్రాహ్మణాధ్యాయములో (భూమికాండము లోనిది)

(డి) వైఖానసోవనేవాసి వానప్రస్థశ్చ తాపసః. — బాణభట్టుని శబ్దరత్నకోశము.
మఱి అనేక యితర జాతులు నివ్వబడినవి.

104. పుష్పమూలఫలైర్వాపి కేవలైర్వర్తయేత్సదా। కాలపక్వైః స్వయం శీర్ణైః వైఖానసమతే స్థితః॥ — మను IV 21

శ్రీ అరవిందుల అభిప్రాయములు, సమీక్షలు.

కొన్ని ప్రశ్నోత్తరములు

శ్రీ ఏ. వెంకటరావు, తిరుపతి.

(గతసంచిక తరువాయి)

వ్యాధినివారణలో వైద్యుల నిరంతరాపజయము, ముఖ్యముగ శాస్త్రమున వ్యతిరేకముగా ఏమియు ఋజువుచేయలేనప్లే, అనేక జోస్యములు తప్పు అను విషయము, ప్రాథమికముగా జ్యోతిషమున కెదురుగా నేమియు ఋజువుచేయలేవు ఈఅపజయమునకు ప్రథమకారణము, అధిక సంఖ్యాకులగు వృత్తిగా చేపట్టిన జ్యోతిష్కులు. శాస్త్రదృష్ట్యా జోస్యము చెప్పుటకంటె, తమ ఆశ్రితులను సంతోషపెట్టు కపటులగుటవలన (అట్టివారు బహుశః అధిక సంఖ్యాకులు కలరు) లేదా ఆశ్రితులొసగు మూల్యమునే ప్రధానముగ దృష్టిపెట్టుకొని, అనుభవాభ్యాసములపై మాత్రమే ఆధారపడి, ప్రమత్తతతో చేయు కపటులగు అజ్ఞాన, అసమర్థులగుటవలన. ఒక వేళసమర్థులగు జ్యోతిష్కులు తరచు ఓడిపోయినను, శాస్త్రముగాని దానిని వారుపయోగించిన తీరు ప్రధానముగ ప్రయోగసిద్ధము (empirical) గావించుటయే, లేదా అందులోని కొన్ని నియమములు, సిద్ధాంతములు తప్పులుకావచ్చును. ప్రతి శాస్త్రము దాని ప్రయోగాత్మక దశనుండి వెలువడవలెను. కొన్ని—వైద్యవిద్య—ఇప్పుడిప్పుడే వెలువడినవి. ప్రతి శాస్త్రముకూడ తరువాత విడిచిపుచ్చబడిన, లేక సంస్కరించబడిన తప్పుడు సామాన్యవాదములతోను, సరిగాని సిద్ధాంతములతోను, అసంపూర్ణ నిబంధనలతో తమ పురోగమనమునబరువెక్కెను. వైద్యశాస్త్రములో ప్రధానాంశమే మనగా—మూలికలు, లోహములు, ఇతర రోగనివారకములకు శరీరముపై కొన్ని ఫలితములు కలవా, లేవా అనియు, వానిగుణములు, లక్షణములు, తగినన్ని దశలలో (Cases) వానియొక్క కారణ, ఫలితముల క్రమ సంబంధముస్థాపించి, సమర్థించుట కవకాశమున్నదా లేదా అనునది. అటులనే జ్యోతిషములో ప్రాథమిక ప్రశ్నయగు, భూమిపైన, వానిజీవరాశులపై గ్రహప్రభావముల గురించి విశ్వముయొక్క కారణ వాదములోని ప్రథమ పరిణామ అంశము (a priori argument) చాల సమగ్రముగ కలిసి యున్న సూర్యకుటుంబములో అన్ని గ్రహములలో ఒక దానిపై వేరొక దానికి పరస్పర ఆకర్షణ, లేదా ఒక గ్రహరాశివారు అత్యంత ప్రతిభావితులగుట లేక ఇతర గ్రహముల ప్రభావములకు పూర్ణముగా లోనగును అన్న అభిప్రాయములో ముఖ్యముగ హేతువు లేకపోలేదు, ఇంకమిగిలిన సందేహమేమనగ-ప్రారంభజ్ఞానశక్తిని (rationality) ఒప్పుకొనిన తర్వాత, లేక పూర్తిగా త్రోసిపుచ్చకున్న,—[1]) అదియదార్థమునకు ఉన్నదా (2) — ఈ ప్రాభవములెంత వరకు పోవును, వాని స్వరూప. స్వభావములేమి అను అంశములు. వాని ప్రాభవములు మనకాయములనేగాక మన అధ్యాత్మ సత్తనుకూడ మార్చునని జ్యోతిషము వక్కాణించుచున్నది ఒకవేళ భూత మనోధాతువులు వేర్వేరు స్వేచ్ఛారూపముల నుండి, వానికి పరస్పర ప్రభావము లేకపోయిన, అట్టి ఫలితము ఉండకూడదు కాని ఇందులో అ

విధముగాలేదు. అదే కారణవాదముగ పరిగణించు,
విశ్వముయొక్క భౌతిక దృక్పథము ద్వారాచూచిన,
భౌతిక వస్తుఫలితమే మనస్సు. దానిస్థితిగతులు
భౌతిక వస్తువునుబట్టి నిర్ణయించబడును. గ్రహ
ప్రభావముల నంగీకరించిన యెడల, భౌతికవస్తు
వులు భూమిపై ఆధ్యాత్మస్థితులను కలుగచేయుచు,
మన ఆధ్యాత్మిక స్థితిగతులను నిర్ణయించు విషయ
ములో అసాధ్యమైనదేదియును లేదు. ఇంకను
అధికముగ నిజమగుహేతువాద దృష్ట్యా భూత
మనోధాతువులు ఒకదానినొకటి ప్రభావితము గావిం
చుచు, స్థిరీకరించుచున్నవి. ఇచటగూడ, విశ్వ,
భూత, మనోధాతువులు, వ్యక్తిత్వమనోధాతువులపై
పనిచేయుచున్నపుడు, గ్రహకుటుంబగతులు ఏకము
కావచ్చును లేదా వారిక్రియలలో మొట్టమొదటి
గడ్డుసమస్యదశ (nodus) కావచ్చును మరియు
జ్యోతిషము, ప్రవచనములు పైపైన నమ్మదగినవిగా
నుండును. ఇంకా, జ్యోతిష్యమేమని వచించుననగా-
మన జీవితముల సంపూర్ణగతిని ఈ ప్రభావములు
నిర్ణయించుననియు. మరియు కాలమే అన్నిటను
ముఖ్యమైనదని, అది మానవులు, సంఘటనలపై
కాలప్రభావము అను ప్రాముఖ్యమైన సందేహమును
రేకెత్తించును; మన జీవితప్రభావమును, మన
భావ అవస్థలను కాలము నిర్ణయించునా? అయినచో
ఎంతవరకు, ఏ విధముగా జ్యోతిషము లేవదీసిన
(ప్రేరేపించిన) విధముగా ఆ ప్రశ్నను స్పష్టీకరించు
టకు,-ఒక క్లిష్ట ముహూర్తముగలస్థితులు (ఈ సం
దర్భములో పుట్టిన ముహూర్తము) మనభౌతిక
మానసిక పరిస్థితులను, మన యావజ్జీవితగతిని
నిర్ణయించునా? లేక అధికభాగము నిర్ణయించునా?
మరియు అసంబంధమగు గమనములు, సూర్యుడు,
గ్రహములు, భూమి, మున్నగువానిపరస్పరస్థితులు-
ఈ నిర్ణయములలో ప్రథమ సమస్య అవునా లేక
అవి ఏదో విధముగా, ఫలితప్రాయమగు గుర్తులా?
రెండవది, తరవాతవచ్చు, కాలపరిణామములోని
మార్పులు, వాటంతటవికాని, మొదటికాలములోని
మార్పుల దృష్ట్యా చూచినగాని, మన ప్రాథమిక
భౌతిక, మానసిక స్థితిగతులను, మన జీవితచరిత్ర
గతుల తీర్చిదిద్దు, జతపడి పరంపరగా వచ్చు
పరిస్థితుల గమనమును క్షణక్షణమునకు, దశదశ
లకు నిర్ణయించునా? అయినచో, మరల, ఒక ఇవ్వ
బడిన ముహూర్తమునకు తత్సంబంధమైన గతులు,
వాని పరస్పరస్థానములు ఒక సమస్య అగునా లేక
తదనంతర నిర్ణయఫలితములకు కూడ ప్రముఖమగు
సాంకేతములగునా? దైనందినప్రయోజనములన్ని
టికి నిర్ణయకారులుగా వానిని గైకొనవచ్చునా లేక
మన జీవిన సత్తల నిర్ణయమునకు బలవత్తర
చిహ్నములుగ, ఏమైనప్పటికి, గైకొనవచ్చునా?
జ్యోతిషము రేకెత్తించు ప్రశ్న అదియే. నిజాని
కది, సంపూర్ణమగు న్యాయము, కారణవాదములతో
కూడినప్రశ్న. పూర్వపు ఆధారములనుబట్టి, దానిని
గర్హించి ప్రాచీన అనుభవమును సూత్రములు,
సిద్ధాంతములక్రింద క్రోడీకరించి, ఇచ్చిన అంగి
కారము నేవో పూర్వపు ఆధారములనుబట్టి, దాని
నొక మూఢనమ్మకముగను, బాలక్రీడగను త్రోసి
పుచ్చగలమా? ఈ విషయములలో కారణ ఫలిత
ముల సంబంధము కలదనుకొన్నను-లేక, ఒకవేళ
సంభావ్యమును (ఆకస్మికమును) (casuality)
వివాదించిన, తదుపరిదశకు గొంపోవు పూర్వపు
స్థితి అనుకొన్నను, ఆ అనుబంధమును నిర్ణయించు
టకు, తెలిసికొనుటకు, శాస్త్రీయజోస్యము సాధ్యమై
నప్పటికిని,-నిర్ణయములే సాధ్యముకావని మనము
అనంగికరించిన తప్పు-అను రెండు ప్రతిపాదనలు
కలవు.

(సశేషము)

శ్రీ వేదాంతదేశికులు

కన్నడ మూలము :

శ్రీ డి. కృష్ణయ్యంగార్

అనువాదము :

శ్రీ అయాచితుల హనుమచ్ఛాస్త్రి యం ఏ.,

ఆఫీసర్

(గతసంచిక తరువాయి)

అర్థపంచకము

జనప్రియమైన శ్రీ వైష్ణవ సిద్ధాంతమునకు కర దీపిక అని చెప్పవచ్చును. శ్రీమన్నారాయణుడే ప్రాప్యము. జీవాత్మ ప్రాపక వస్తువు. ప్రాప్యమును ప్రాపక వస్తువు ప్రాప్తించు ఉపాయమే ప్రపత్తి. ప్రపత్తికి ఫలము పరమపద పరిపూర్ణానుభవము ఇటువంటి మార్గమునకుగల విరోధావరోధ ములను వివేకియైన ముముక్షువు తప్పక తెలియదగును. ఈ విషయము లన్నింటిని అర్థపంచకము బోధించును. ఈ గ్రంథమునకు దొడ్డయాచార్యులవారు విశేష గౌరవమునిచ్చి యున్నారు. సిద్ధాంతలక్షణములను, తెలియవలెననెడి ఉత్సాహము గలవారు ఈ గ్రంథ మును అవశ్యము పఠింపవలెను.

పన్నిరునామం అనునది

శ్రీ వైష్ణవులు ధరించు ద్వాదశ ఊర్ధ్వపుండ్ర ములను గురించి వ్రాయబడినది. విష్ణుభక్తులు తప్పక ధరించవలసిన నామములు వానిప్రమాణము ఎట్లుండవలెననునది ఇందలి విచారణ. ప్రమాణ శర ణులైన వారికిది ఆవశ్యకమేగదా! విష్ణుభక్తులు ఏ ఏ పదార్థములను సేవింపవలెను? వీనివల్ల ఎట్టి ధార్మిక భావనలు ప్రబోధితములగును. అను విషయము గురించి ఆహారనియమము అను ఇరువది ఒక్క పద్యములతో కూడిన ప్రబంధములో తెలుప బడినది.

తిరుమంత్రచ్చురుక్కు, ద్వయిచ్చురుక్కు, చరమ శ్లోకచ్చురుక్కు :— వీనిలో మూడు మహా మంత్రముల వివృతిగలదు. వీనియందు మొదటిది సమస్తమునకు ఆధారభూతుడైన పరమపురుషుని నామములలో మిగుల శ్రేష్ఠమైన 'నారాయణ' అను శబ్దమును గురించి పూర్ణజ్ఞానము కలుగ జేయును. ఇది అత్యంత శ్రేష్ఠమైనది గనుక, దీనికి తిరుమంత్రము, మూలమంత్రము, అష్టాక్షరి— మొద లైన పేరులు వచ్చియున్నవి. ఈ మంత్రము యొక్క మూడవపదమందలి చతుర్థీవిభక్తిలోని అర్థమును పరిశీలించి, తెలియుచో సకలాభీష్ట ములను పడయవచ్చును. ఈ మంత్రమునకు తొమ్మిది విధముల భేదములు గలవు. వీని నన్నింటిని ఆచార్యులవారు స్వయముతెలిసికొని, అనుభవించి, మహానిధిగా ఉన్నదీని అర్థమును సకలచేతనుల ఉద్ధారమునకై ఈ గ్రంథరూపములో కరుణించి యున్నారు.

రెండవది— సమస్తచేతనులను ఉజ్జీవింప చేయ వలె ననిన శ్రీమన్నారాయణుని దివ్యపాద పద్మ ములను ఆశ్రయించుటయే పరమ హితకరమైన సాధనము. అకించనులుచేయు సాంగప్రపత్తిఇది.

దీనిని ప్రపత్తియొక్క కరణ మంత్రమనిచెప్ప నొప్పును. దీనికి పదివిధములైన అర్థములున్నవి, మహాధనమువలె పరమభోగ్యమూ, గోప్యమూఅయి ననూ, ఈ మహామంత్రముయొక్క అర్థమును సదా చార్యులనుండి తెలిసికొని ఉజ్జీవించుటలెస్స. పురుషా కార స్వరూపమైన జగన్మాతతోడ నారాయణునికి గల నిత్యసంబంధము ఆయన దివ్య చరణద్వంద్వ మునే ఉపాయముగా పడయుట-మొదలైన విషయ ములు మనస్సునకు హత్తునట్లుగా దీనియందు వివ రింపబడినవి.

చరమ శ్లోకచురుక్కు :— అనునది గీతాచార్యు లైన శ్రీకృష్ణుడు అర్జునుని వ్యాజముతో జగత్తునకు అనుగ్రహించిన "సర్వధర్మాన్ పరిత్యజ్య" అను శ్లోకమునకు అర్థవివరణము. ఈ శ్లోకములోని ప్రతియొక్క పదములోని అర్థమును బడచి హృద యంగముగా వివరించి, ఆచార్యులు ఆశ్రితులను ఉజ్జీవింపచేయుటకై, మహోపకృతి ఒనర్చిరి. సర్వేశ్వరుడైన శ్రీమన్నారాయణుడు ప్రపన్నుల మైన మన సమస్త దుఃఖమును పోగొట్టి, విశాల మైన దయతో సంరక్షించును అనెడు దృఢవిశ్వాస మును చేతనులకు ఆచార్యులవారు కలుగ జేసిరి.

తత్త్వనవనీతము రహస్యనవనీతము మునివాహన భోగము మధురకవి హృదయము

ఈ కృతులు మణి ప్రవాళశైలిలో రచింప బడినవి. రామానుజ దర్శనముయొక్క ఆధ్యాత్మి కము, పారమార్థికమునైన విషయ నిరూపణము వీనియందుగలదు. పూర్వాచార్యులు చెప్పిన దివ్య సూత్రములకు సంక్షేప వివరణములు ఇందుగలవు. అద్వైక్కలప్పత్తు, అనుకృతి పదునొకండు పద్య ములతోకూడిన తమిళ భక్తిగీతము. ఇది సర్వోత్త మమైన, గుణములతో కూడినది. ప్రపన్నులకు, ప్రపత్తినాకాంక్షించువారికి ఉపాదేయతమమైన సార తమ గ్రంథమిది.

తిరుచ్చిన్నమాలై

కాంచీపురమున వేంచేసియున్న వరదరాజ స్వామివారి ఉత్సవ సమయమున మ్రోగుకహాళ వాద్యమునుగూర్చిన పద్యమిది. దీనియందు తిరు మంత్రార్థ వివరణము గలదు. శ్రీవరదరాజస్వామి వారి ప్రభావము ఈ చిన్న ప్రబంధములో కర్ణా మృతమగునట్లు వర్ణితమైనది.

అంజలి వైభవము, కవిశిఖామణి

ఇవిరెండు, శ్రీవైష్ణవ సిద్ధాంతమునకు పరమ ధ్యేయమైన ప్రపత్తిశాస్త్రమును వివరించును. సార భూతమైన పద్ధతిని, వేదాంతరహస్యము, శ్రీవైష్ణవ సిద్ధాంతము ఇందునిరూపితములు.

రహస్య రత్నావళీ హృదయము

రహస్యరత్నావళి, తత్త్వరత్నావళి, ప్రతిపాద్య సంగ్రహము :— ఈ నాల్గు ప్రబంధములు శ్రీవైష్ణవ తత్త్వమునకుచెందిన సాంకేతిక గూఢార్థములను తెలియజేయును.

రహస్యసందేశవివరణము

రహస్యసందేశము, తత్త్వసందేశము :— ఇవి మూడును ప్రసిద్ధ తత్త్వ ప్రకరణ గ్రంథములు. సర్వజ్ఞసింగప్ప అనురాజకుమారుని శ్రీవైష్ణవ భక్తునిగా మార్చుటకై వ్రాసిపంపిన కృతులివి. వీనిని అతడు చదువుకొని వైష్ణవుడై, ఆచార్యుం శిష్యుడైనట్లు చెప్పుదురు. (సశేషము)

శ్రీ ఆనందనామ సంవత్సర ఉత్సవాదులు

నవంబరు

10–11–74	ఆదివారము	తిరుచానూరు శ్రీ పద్మావతీదేవి బ్రహ్మోత్సవారంభం ధ్వజారోహణం
12–11–74	మంగళవారము	నరకచతుర్దశీస్నానం రాత్రి 'చంద్రోదయకాలే'
13–11–74	బుధవారము	దీపావళి అమావాస్య తిరుమల శ్రీవారి దీపావళి ఆస్థానము, కేదారగౌరీవ్రతం ఘూర్జర సంవత్సరాది
14–10–74	గురువారము	తిరుచానూరు శ్రీ పద్మావతీదేవి గజవాహనోత్సవము
15–11–74	శుక్రవారము	శ్రీ పద్మావతీదేవి గరుడోత్సవము
16–11–74	శనివారము	వృశ్చిక సంక్రమణం
17–11–74	ఆదివారము	శ్రీ పద్మావతీదేవి రథోత్సవము
18–11–74	సోమవారము	శ్రీ కపిలేశ్వరస్వామి సన్నిధిలో కార్తీకసోమవారాభిషేకం, శ్రీపద్మావతీదేవి పంచమీ తీర్థోత్సవం అవభృథోత్సవం (చక్రస్నానం) ధ్వజావరోహణము
19–11–74	మంగళవారము	శ్రీ కపిలేశ్వరస్వామివారి సన్నిధిలో స్కందషష్ఠ్యుత్సవము
20–11–74	బుధవారము	శ్రీ తిరుమంగై ఆళ్వార్ ఉత్సవారంభము
25–11–74	సోమవారము	నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి (ప్లవ) తెప్పోత్సవారంభం
26–11–74	మంగళవారము	క్షీరాబ్ధిద్వాదశి, చక్రతీర్థముక్కోటి, కైశికద్వాదశి ఆస్థానం, చాతుర్మాస్య వ్రతసమాప్తి
28–11–74	గురువారము	కపిలేశ్వరస్వామిసన్నిధిలో అన్నాభిషేకము, కపిలతీర్థ ముక్కోటి, సువర్ణముఖరీతీర్థ ముక్కోటి, రుద్రపాదాలు, శివాలయములలో కార్తీక దీపోత్సవం
29–11–74	శుక్రవారము	విష్ణ్వాలయములో కార్తీకదీపోత్సవం, చంద్రగ్రహణం, శ్రీతిరుమంగై యాళ్వార్ శాత్తుమొర; నారాయణవనం శ్రీ కల్యాణవేంకటేశ్వరస్వామి తెప్పోత్సవం పూర్తి
30–11–74	శనివారము	శ్రీ తిరుప్పాణాళ్వార్ వర్షతిరునక్షత్రం

డిశంబరు

14–12–74	శనివారము	తిరుమల శ్రీవారిసన్నిధిలో అధ్యయనోత్సవారంభము, పగల్పత్తు తొడక్కం
15–12–74	ఆదివారము	శ్రీ గోవిందరాజస్వామివారు ఆంజనేయస్వామివారి సన్నిధిలో వేంచేయడం
16–12–74	సోమవారము	ధనుస్సంక్రమణం (8–46 A. M.) ధనుర్మాస ప్రారంభం, శ్రీవారి సన్నిధిలో ధనుర్మాస పూజారంభం
24–12–74	మంగళవారము	తిరుమల శ్రీవారి సన్నిధిలో పగల్పత్తు చిన్నశాత్తుమొర
25–12–74	బుధవారము	శ్రీ వైకుంఠఏకాదశి, తిరుమల శ్రీవారిసన్నిధిలో రాపత్తు తొడక్కం, వేదపారాయణ తొడక్కం [శ్రీస్వామిపుష్కరిణీతీర్థ ముక్కోటి]
26–12–74	గురువారము	శ్రీ కపిలేశ్వరస్వామి (ప్లవ) తెప్పోత్సవారంభం, ముక్కోటి ద్వాదశి
28–12–74	శనివారము	శ్రీ కపిలేశ్వరస్వామివారి తెప్పోత్సవం పూర్తి
29–12–74	ఆదివారము	శ్రీ కపిలేశ్వరస్వామివారి సన్నిధిలో ఆర్ద్రాదర్శనోత్సవం
30–12–74	సోమవారము	తిరుమల శ్రీవారి సన్నిధిలో ప్రణయకలహోత్సవం

శ్లో॥ శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాకారం గగనసదృశం మేఘవర్ణం శుభాంగమ్
లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్ధ్యానగమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైకనాథమ్.'

అని ప్రార్థించి విషయమంతయు విన్నవించెను. విన్నాఁడు శ్రీహరి. 'దుర్వాసా! అహంకారమే అన్నింటి నణచును. ఈ సుదర్శనము నడ్డుటకు నా చేతిలోఁగూడ నేమియులేదు. నీకిష్టమైన నా భక్తుఁడైన యంబరీషుని పాదాలపైఁబడి వేడినచో అతఁడే యీ సుదర్శనుని త్రిప్పగలఁడు'

అని పలుకగా దుర్వాసుఁడు ఖిన్నాంతఃకరణుఁడై పోయి యేడ్చుచు నా మహారాజు అంబరీషుని పాదాల నంటెను. అంత భక్తుఁడు సుదర్శనుని ప్రార్థింప నా చక్రము వెనుకకుపోయెను.

తనపనిని తన కోపమును నిందించుకొనుచు ముని క్రుచ్చు కూడ మహారాజునింట స్వస్థతగా భుజించి సంబరమంది యాశీర్వదించి యింటికి పోయెను.

జనులెల్లరు భక్తి ప్రభావమున కచ్చెరువందినారు. ఏకాదశీవ్రత మహిమ యిట్టిదిగదా!

బాలికలారా;

దురహంకారమును విడువనిచో నెంతవారికైన ఆపదలుపైబడును.

(54 పేజి తరువాయి)

19– 3–75	బుధవారము	శ్రీ కోదండ రామస్వామివారి రథోత్సవం
20– 3–75	గురువారము	శ్రీ కోదండ రామస్వామివారి అవబృథోత్సవం చక్రస్నానం ధ్వజావరోహణము
21– 3–75	శుక్రవారము	శ్రీ శాలనాచ్చియార్ ఉత్సవారంభము
23– 3–75	ఆదివారము	తిరుమల శ్రీవారి తెప్ప ఉత్సవ ప్రారంభము
26– 3–75	బుధవారము	నాగులాపురం శ్రీ వేదనారాయణస్వామి సూర్యసేవారంభం
27– 3–79	గురువారము	హోళిపండుగ,మదనపూర్ణిమ, తిరుమల శ్రీవారితెప్పోత్సవం పూర్తి శ్రీశాలనాచ్చియార్ పంగున్యుత్తర శాత్తుమొర, శ్రీ గోవిందరాజ స్వామి పూలంగి సేవ
8– 4–75	మంగళవారము	తాళ్ళపాక అన్నమాచార్యవర్ధంతి

Edited and Published on behalf of the T. T. Devasthanams by K. Subba Rao, M. A., and Printed at T. T. D. Press by M. Vijayakumar Reddy, Manager, T.T.D. Press, Tirupati.

TIRUMALA TIRUPATI DEVASTHANAMS

Roc. No. R4-2557/74, dated 21-10-1974.

RESERVATION OF ACCOMMODATION

Accommodation shown below, will be reserved on payment of requisite service charges in advance.

Sl. No.	Description of accommodation	Service charges per day
	TIRUMALA :	
1.	Sri Venkateswara Guest House	Rs. 15/-
2.	Sri Srinivasa, Venkatachala, Alwar Nagar Cottages.	Rs. 16/- and Rs. 20/- (Full cottage) Rs. 7/- and Rs. 9/- (Half Cottage)
3.	Valley View, Narayana Giri Cottages	Rs. 16/-
4.	Sankhu Mitta, Seshadri Nagar, Anjanadri Nagar, Garudadri Nagar Cottages	Rs. 10/- (Full cottage) Rs. 5/- (Half cottage)
	TIRUPATI :	
1.	T. T. D. Guest House	Rs. 10/-
2.	Sri Srinivasa Choultry (Furnished Rooms)	Rs. 8/-
3.	Sri Govindarajaswamy Choultry (Furnished Rooms)	Rs. 6/-

NOTE :— Unfurnished accommodation in all the choultries at Tirumala/Tirupati is **FREE.**

Service charges, indicating the period of stay, number of persons to be accommodated and type of accommodation required, shall be remitted through crossed Bank draft / Money Order drawn in the name of the Reception Officer, Tirumala / Tirupati, one week in advance.

Reception Officers, Tirumala / Tirupati, may be contacted for further details required.

(Sd.) P. S. RAJAGOPALA RAJU,
Executive Officer.